TS-27-0016491

ప్రజా పక్షం.. ప్రజా గొంతు..


జయ జయహే
# సూర్యోదయం

హైదరాబాద్ | సంపుటి -2 | సంచిక -142 | పేజీలు : 8 | ఎడిటర్ : శివకృష్ణ | శుక్రవారం 4 సెప్టెంబర్ 2026 | వెల : 4/-

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న సూర్యోదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 9515342857




# 2027 వరకు ఎల్‌నినో..

## డబ్ల్యూఎంఓ సంచలన హెచ్చరిక.. భారత్‌కు మరో వాతావరణ ముప్పు

- 100 శాతం కొనసాగింపు అవకాశముందని డబ్ల్యూఎంఓ అంచనా
- 2026 చివరికి తీవ్ర స్థాయికి చేరే అవకాశం
- పసిఫిక్ సముద్రంలో అసాధారణ వేడి
- భారత్‌లో ఇప్పటికే 16 శాతం వర్షపాతం లోటు
- దేశంలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం
- వ్యవసాయం, నీటి వనరులపై ఒత్తిడి ముప్పు




### అధికారిక కార్యక్రమాలు, ప్రారంభోత్సవ ప్రకటనల్లో

# మంత్రుల ఫొటోలు లేకపోవడం సరికాదు



వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ప్రకటనల్లో కనిపించని మంత్రి నిమ్మల ఫొటో

నిమ్మల ఫొటోను ముద్రించకపోవడాన్ని తప్పుబట్టిన చంద్రబాబు

భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదని ఆదేశం

**అమరావతి**

ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు, ప్రారంభోత్సవ ప్రకటనల్లో ప్రొటోకాల్ ఉల్లంఘనలు చోటుచేసుకోవడంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వానికి సంబంధించిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ ప్రకటనల్లో సంబంధిత శాఖ మంత్రుల ఫొటోలు లేకపోవడం తీవ్రమైన పొరపాటని, ఇది ఏమాత్రం సరికాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ప్రకటనల్లో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఫొటోను ముద్రించకపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా కఠిన జాగ్రత్తలు - మిగతా3లో

### మంత్రివర్గం నుంచి

# సురేఖ ఔట్

- రాష్ట్ర రాజకీయాల్లో సంచలన పరిణామం
- మంత్రి వర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్
- ఈ బర్తరఫ్‌కు సంబంధించిన అధికారిక సిఫార్సును ఇప్పటికే రాష్ట్ర గవర్నర్‌కు పంపినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం స్పష్టం
- తక్షణమే తొలగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం
- పలు కీలక నామినేటెడ్ పదవుల్లో ప్రభుత్వం మార్పులు, నియామకాలు చేపట్టింది.
- తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్న డాక్టర్ జి. చిన్నారెడ్డి నియామకాన్ని తక్షణమే రద్దు
- చిన్నారెడ్డి స్థానంలో ప్రణాళికా సంఘం నూతన ఉపాధ్యక్షురాలిగా గద్వాల్ విజయలక్ష్మి
- తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నెరేళ్ల శారద



**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. మంత్రి వర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్ అయ్యారు. ఈ మేరకు ఆమెను తక్షణమే తొలగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ బర్తరఫ్‌కు సంబంధించిన అధికారిక సిఫార్సును ఇప్పటికే రాష్ట్ర గవర్నర్‌కు పంపినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం స్పష్టం చేసింది. దీనితో పాటు పలు కీలక నామినేటెడ్ పదవుల్లో ప్రభుత్వం మార్పులు, నియామకాలు చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్న డాక్టర్ జి. చిన్నారెడ్డి నియామకాన్ని తక్షణమే రద్దు చేస్తున్నట్లు సీఎం రేవంత్ నిర్ణయించారు. చిన్నారెడ్డి స్థానంలో గద్వాల్ విజయలక్ష్మిని ప్రణాళికా సంఘం నూతన ఉపాధ్యక్షురాలిగా నియమించారు. మరోవైపు, - మిగతా3లో




## కొండా సురేఖ వ్యవహారంపై రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

- కొండా సురేఖ వివాదంపై స్పందించిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి
- ఈ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని స్పష్టీకరణ
- కొండా సురేఖ చేసిన తప్పుల రికార్డు హైకమాండ్ వద్ద ఉందని వ్యాఖ్య
- పార్టీ తీసుకునే నిర్ణయానికి ఆమె కట్టుబడి ఉండాలని సూచన

### ఇక బడి విద్యార్థుల వివరాలు

# డిజిటలైజేషన్




అపార్ నమోదుపై విద్యాశాఖ ఫోకస్!

హైదరాబాద్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వివరాలను మరింత క్రమబద్ధంగా నమోదు చేసేందుకు అమల్లోకి కొత్త విధానం

ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న ప్రతి విద్యార్థి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు

**హైదరాబాద్**

విద్యార్థి వివరాలు ఒకసారి డిజిటల్‌గా నమోదైతే.. భవిష్యత్తులో అతడి విద్యకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడం మరింత సులభం కానుంది. ఆధార్ ద్వారా విద్యార్థి గుర్తింపును నిర్ధారించడంతో పాటు, అపార్ ద్వారా విద్యార్థి చదువు, మార్కులు, ప్రతిభ, సాధించిన పురస్కారాలు వంటి విద్యా వివరాలను ఒకేచోట అందుబాటులో ఉంచే అవకాశం ఉంటుంది. విద్యార్థుల వివరాలను నమోదు చేయడంలో ప్రధానంగా మూడు అంశాలపై అధికారులు దృష్టి - మిగతా3లో




## భారతీయులకు అమెరికా షాక్

- త్వరలో ఈబీ-1 గ్రీన్ కార్డుల జారీ నిలిపివేత
- కొన్ని వారాల్లోనే కోటా ముగియనుందని అమెరికా హెచ్చరిక
- అధిక డిమాండ్ వల్లే ఈ పరిస్థితి అని తెలిపిన స్టేట్ డిపార్ట్‌మెంట్
- ఇప్పటికే అందుబాటులో లేని ఈబీ-2 వీసాలు
- 12 ఏళ్లకు పైగా నిరీక్షణతో కొనసాగుతున్న ఈబీ-3 వీసా క్యూ

### అక్టోబరు నుంచి

# కొత్త పింఛన్లు

- ప్రతి ఒక్కరికీ దశల వారీగా కొత్త పింఛన్లు మంజూరు
- తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్
- కేబినెట్ భేటీకి ముందు మంత్రులతో సమావేశమైన లోకేశ్.. పలు అంశాలపై దిశానిర్దేశం
- స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో సిద్ధమై.. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపు



**అమరావతి**

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ దశల వారీగా కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ.. అర్హులకు కొత్త పింఛన్లు అందించాలని మంత్రులకు సూచించారు. కేబినెట్ భేటీకి ముందు మంత్రులతో సమావేశమైన లోకేశ్.. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో సిద్ధమై.. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అక్టోబరులోగా స్థానిక ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని, ఎన్నికలు వాయిదా పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలను కూడా త్వరగా పరిష్కరించి.. అన్ని స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేలా - మిగతా3లో

# గీతంలో వైభవంగా ఓనం వేడుకలు

## రంగులు, సంస్కృతి, స్నేహభావంతో కేరళం సాంస్కృతిక వారసత్వాన్ని చాటాయి








**సూర్యోదయం న్యూస్ - పటాన్ చేరు 04 సెప్టెంబర్ 2026**

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం కేరళం గొప్ప సాంస్కృతిక వారసత్వమైన ఓనం పండుగను ఉత్సాహభరితంగా, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. రంగులు, సంస్కృతి, స్నేహభావంతో నిర్వహించే ఈ ఉత్సవాలు గీతం విద్యార్థులు, అధ్యాపకులను ఒకచోట చేర్చాయి. కేరళ సాంప్రదాయ పంటల పండుగ అయిన ఓనం, మలయాళీ మాసమైన చింగంలో జరుపుకుంటారు. ఇది ఆగస్టు-సెప్టెంబరు నెలల్లో వస్తుంది. పది రోజుల పాటు జరిగే ఈ పండుగ, పౌరాణిక రాజు మహాబలిని స్మరించుకుంటూ, కృతజ్ఞత, శ్రేయస్సు, ఐక్యత, సోదరభావ స్ఫూర్తిని చాటుతుంది. ఈ పండుగ కేరళంకు ప్రకృతితో ఉన్న గాఢమైన అనుబంధాన్ని, దాని సంగీతం, నృత్యం, క్రీడలు, సామూహిక వేడుకల యొక్క గొప్ప సంప్రదాయాలను కూడా ప్రతిబింబిస్తుంది. గీతం హైదరాబాదు ప్రాంగణంలో రంగురంగుల పూలు, సాంప్రదాయ సంగీతం, ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలతో కళకళలాడింది. విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు, వివిధ రకాల పండుగ కార్యక్రమాల ద్వారా కేరళ సంప్రదాయాల వైభవాన్ని ప్రదర్శించారు. ఈ వేడుకలు కేరళం యొక్క రుచికరమైన వంటకాలతో పాటు, విశిష్ట పాకశాస్త్ర వారసత్వాన్ని చాటిచెప్పే అద్భుతమైన ఓనం సద్య విద్యార్థులను లొట్టలేయించింది. పండుగ వాతావరణానికి మరింత శోభను చేకూరుస్తూ, కేరళ సాంప్రదాయ 'చెండ మేళం'తో ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా ముగిసింది. ఇది ప్రాంగణాన్ని లయ, వైభవంతో నింపింది. ఈ వేడుక విద్యార్థులను, అధ్యాపకులను ఆనందం, ఐక్యత, సాంస్కృతిక వినిమయం అనే స్ఫూర్తితో ఒకచోట చేర్చింది. ఈ ఉత్సవాలు భారతదేశపు విభిన్న సాంస్కృతిక సంప్రదాయాలను గౌరవిస్తూనే, ఐక్యతను, బలమైన సామాజిక భావవను పెంపొందించాలనే గీతం నిబద్ధతను ప్రతిబింబించాయి. గీతం హైదరాబాదులో జరిగిన ఈ ఉత్సాహభరితమైన ఓనం వేడుకలు, సాంస్కృతిక వైవిధ్యాన్ని కలిసి జరుపుకున్నప్పుడు అది ఐక్యతా బంధాలను, అనుబంధాన్ని బలపరుస్తుందనే విషయాన్ని చక్కగా గుర్తు చేశాయి.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారుల సందడి









**- శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించిన నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ విద్యార్థులు**

**- ఉట్టి కార్యక్రమం, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో పండుగ వాతావరణం**

**సురారం, సెప్టెంబర్ 3: (సూర్యోదయం ):**

సురారంలోని నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉట్టి కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. విద్యార్థులు ఎంతో ఆనందోత్సాహాలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల కేరింతలు, సందడి పాఠశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంగా మార్చాయి.శ్రీకృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ మాట్లాడుతూ, శ్రీకృష్ణుని జీవితం, బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ధర్మాన్ని కాపాడటం, కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించడం, ప్రేమ, ఐక్యత, సత్యం వంటి విలువలను విద్యార్థులు తమ జీవితాల్లో అలవర్చుకోవాలని సూచించారు.భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయడంలో ఇటువంటి వేడుకలు ఎంతో ముఖ్యమైనవని ఆయన తెలిపారు. విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ఐక్యతా భావాన్ని పెంపొందించేలా పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం పేర్కొంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడంతో నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.

# కాంగ్రెస్ అవినీతి పాలనపై కదంతొక్కిన “కుత్బుల్లాపూర్ గులాబీ సైన్యం”...






**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 3: (సూర్యోదయం ):**

కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా పాలనపై వారం రోజులపాటు నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి మండల రెవెన్యూ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు.... డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ, జీవో 59 ఇళ్ల క్రమబద్ధీకరణ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ రెవెన్యూ ఉన్నతాధికారులకు వినతిపత్రం....కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా పాలనపై సమర శంఖం పూరించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపుమేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో ఈనెల 7 రోజుల పాటు నిర్వహించనున్న నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి రెవెన్యూ కార్యాలయాల వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అవినీతిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రాజకీయాలకతీతంగా, పార్టీలకతీతంగా నిష్పక్షపాతంగా అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించిన ఘనత కేసీఆర్ ఆధ్వర్యంలోని బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు.కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు దక్కాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తమ అనుయాయులకు, దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తూ అనర్హులకు కేటాయిస్తుందన్నారు. కాబట్టి రెవెన్యూ ఉన్నతాధికారులు ఈ అవినీతి పాలనపై నిష్పక్ష విచారణ చేపట్టి దళారులుగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న జీవో 59 దరఖాస్తులను వెంటనే పూర్తిచేసి పేద ప్రజల ఇళ్లను క్రమబద్ధీకరించాలి. ఇందిరమ్మ పథకం క్రింద అర్హులకు ఇళ్లను నిర్మించి ఇస్తామని చెప్పి దరఖాస్తుదారుడు నుంచి పదివేల రూపాయలు కట్టించుకున్న ప్రభుత్వం, ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం కుత్బుల్లాపూర్ లో ఎక్కడ ప్రభుత్వ భూమి కేటాయించారు, ఏ విధమైన నిర్మాణాలు చేపడుతున్నారు, ఎప్పటి లోగా ఇండ్ల నిర్మాణం చేపట్టి పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తారనే దానిపై దరఖాస్తుదారులకు, నిరుపేదలకు స్పష్టత ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రభుత్వం మరో మారు నిరుపేదలను మోసం చేస్తుండగా కొందరు దళారులు మాత్రం ఇదే అదునుగా భావిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారని, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టి అందుకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అనంతరం అర్హులకు అందాల్సిన డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు లో జరుగుతున్న అవినీతి, జీవో 59 క్రమబద్ధీకరణ వంటి అంశాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి దళారులపై పడిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రెవెన్యూ ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## లెనిన్ నగర్ చైతన్య విద్యానికేతన్ స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**- శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో అలరించిన విద్యార్థులు.. ఉట్టి కార్యక్రమంతో పండుగ సందడి**





**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 3: (సూర్యోదయం ):**

లెనిన్ నగర్‌లోని చైతన్య విద్యానికేతన్ స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు.పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉట్టి కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. విద్యార్థులు ఎంతో ఆనందోత్సాహాలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల కేరింతలు, సందడి పాఠశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంగా మార్చాయి.శ్రీకృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ, శ్రీకృష్ణుని జీవితం, బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ధర్మాన్ని కాపాడటం, కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించడం, ప్రేమ, ఐక్యత, సత్యం వంటి విలువలను విద్యార్థులు తమ జీవితాల్లో అలవర్చుకోవాలని సూచించారు.భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయడంలో ఇటువంటి వేడుకలు ఎంతో ముఖ్యమైనవని ఆయన తెలిపారు. విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ఐక్యతా భావాన్ని పెంపొందించేలా పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం పేర్కొంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడంతో చైతన్య విద్యానికేతన్ స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.

## షాపూర్ నగర్‌లో గంజాయి సేవిస్తున్న ముగ్గురు అరెస్ట్

**డ్రగ్ టెస్టింగ్ కిట్‌లో పాజిటివ్‌గా నిర్ధారణ.. జీడిమెట్ల పోలీసుల చర్య**

**పైప్‌లైన్ రోడ్డు పార్కింగ్ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించిన పోలీసులు**



**జీడిమెట్ల, సెప్టెంబర్ 3:(సూర్యోదయం ):**

విశ్వసనీయ సమాచారం మేరకు జీడిమెట్ల పోలీసులు షాపూర్ నగర్‌లోని డీసీపీ కార్యాలయం సమీపంలో గల పైప్‌లైన్ రోడ్డు పార్కింగ్ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించి, గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, 03.09.2026న నిర్వహించిన తనిఖీల సమయంలో ముగ్గురు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని డ్రగ్ టెస్టింగ్ కిట్ ద్వారా మూత్ర నమూనాలను పరీక్షించగా, గంజాయి సేవించినట్లు పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు పోలీసులు తెలిపారు.అదుపులోకి తీసుకున్న వారి వివరాలు: రామ్‌కోల్లి సంగమేష్ (25), అవిజె నితిన్ (29),దశరథి గణేష్ కుమార్ (24)

సాక్షుల సమక్షంలో అవసరమైన చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసిన పోలీసులు, తదుపరి చర్యల నిమిత్తం ముగ్గురు వ్యక్తులను జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

## సెప్టెంబర్ 4 న మాంసం బీఫ్ దుకాణాల మూసివేత జీహెచ్ఎంసీ ఆదేశాలు

**హైదరాబాద్,** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని 04 సెప్టెంబర్ 2026న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోని అన్ని గొర్రెలు, మేకలు మరియు పశువుల కబేళాలతో పాటు రిటైల్ మాంసం ఽ బీఫ్ దుకాణాలను మూసివేయాలని జీహెచ్ఎంసీ ఆదేశాలు జారీ చేసింది.జీహెచ్ఎంసీ చట్టం, 1955లోని సెక్షన్ 533(బి) కింద జారీ చేసిన నోటీసు ప్రకారం, శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదిన ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు.జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని గొర్రెలు, మేకలు మరియు పశువుల కబేళాలు, మాంసం ఽ బీఫ్ దుకాణాల మూసివేతను సమర్థవంతంగా అమలు చేయడంలో మున్సిపల్ అధికారులకు పూర్తి సహకారం అందించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్లను కోరారు.

ప్రజా పక్షం.. ప్రజా గొంతు..
జయ జయహే సూర్యోదయం
https://suryodhayam.com/
https://epaper.suryodhayam.com/
MANA SHOW
శుక్రవారం
4 సెప్టెంబర్
2026




**సూర్యోదయం న్యూస్ -- సంగారెడ్డి జిల్లా 04 సెప్టెంబర్ 2026 బ్యూరో రఘునాయక్**

ఒకప్పుడు వర్షపు నీటితో కళకళలాడిన నక్కవాగు.. నేడు ఇసుక తవ్వకాలతో రూపురేఖలు కోల్పోతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాగు నుంచి ఇసుకను వెలికితీయడం, వాహనాల్లో తరలించడం, మరోవైపు ఆ ఇసుకను వినియోగించి కృత్రిమ ఇసుక తయారీ చేస్తున్నారన్న ఆరోపణలు సంగారెడ్డి జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా బ్యాతోల్, ఇస్మాయిల్‌ఖాన్‌పేట్, ఏర్దనూరు, దాసు గడ్డ, హనుమాన్ గడ్డ, గుండ్ల మస్నూర్, బోరపట్ల గ్రామ శివార్లలో ఇసుకకు సంబంధించిన కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయన్న స్థానికుల ఆరోపణలపై సంబంధిత శాఖలు దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది.

**వాగు నుంచి లారీల దాకా.. రాత్రివేళల్లో రవాణా?**

స్థానికుల ఆరోపణల ప్రకారం.. పగటి వేళల్లో కంటే రాత్రివేళల్లో ఇసుక రవాణా ఎక్కువగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. లారీల్లో ఇసుకను తరలిస్తూ సరిహద్దులు దాటిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా నుంచి కర్ణాటక రాష్ట్రానికి ఇసుక సరఫరా అవుతోందా? అక్కడ కృత్రిమ ఇసుకకు ఉన్న డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని ఇక్కడి నుంచి ముడి ఇసుకను తరలిస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

రాత్రివేళల్లో భారీ వాహనాల రాకపోకలు సాగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో.. ఆయా వాహనాలకు రవాణా అనుమతులు ఉన్నాయా? ఇసుకకు సంబంధించిన రవాణా పత్రాలు ఉన్నాయా? ప్రభుత్వ రుసుములు చెల్లిస్తున్నారా? నిర్దేశిత మార్గాల్లోనే వాహనాలు వెళ్తున్నాయా? అన్నది అధికారుల తనిఖీల్లో తేలాల్సి ఉంది.

**కృత్రిమ ఇసుక తయారీ కేంద్రాలపై నిఘా ఎక్కడ?**

సహజ ఇసుకకు ప్రత్యామ్నాయంగా వినియోగించే కృత్రిమ ఇసుక తయారీ పేరుతో కొందరు అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇసుకను నిల్వ చేయడం, యంత్రాలతో ప్రాసెసింగ్ చేయడం, కృత్రిమ ఇసుకగా మార్చి ఇతర ప్రాంతాలకు తరలించడం వంటి కార్యకలాపాలు అనుమతుల పరిధిలోనే జరుగుతున్నాయా? లేక నిబంధనలను పక్కనపెట్టి సాగుతున్నాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఇసుకకు సంబంధించిన కార్యకలాపాలపై సమగ్ర తనిఖీలు నిర్వహిస్తే అసలు వ్యవహారం వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

**ప్రకృతి సంపదకు ముప్పు.. ప్రభుత్వ ఆదాయానికి గండి?**

నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరిగితే అది కేవలం ప్రభుత్వ ఆదాయానికే నష్టం కలిగించడం కాదు.. సహజ వాగులు, నీటి ప్రవాహాలు, భూగర్భ జలాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. వాగుల నుంచి యథేచ్ఛగా ఇసుకను తొలగిస్తే భవిష్యత్తులో నీటి నిల్వలు, ప్రవాహ మార్గాలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అదే సమయంలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుములు




చెల్లించకుండా ఇసుక తరలింపు జరుగుతున్నట్లయితే.. అది ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించే అంశంగా మారుతుంది. ఎంత ఇసుక తవ్వారు? ఎంత తరలించారు? ఎంత రుసుము చెల్లించారు? ఎంత ప్రభుత్వ ఆదాయం రావాలి? ఎంత వచ్చింది? అనే లెక్కలు బయటకు రావాల్సిన అవసరం ఉంది.

**విజిలెన్స్ దాడులు.. ఫలితం ఎక్కడ?**

ఇసుక అక్రమ రవాణా, అక్రమ నిల్వలు, కృత్రిమ ఇసుక తయారీపై విజిలెన్స్, రెవెన్యూ, గనుల శాఖలు తనిఖీలు నిర్వహిస్తున్నాయన్న సమాచారం అప్పుడప్పుడు వెలువడుతున్నప్పటికీ.. తూతూమంత్రంగా దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారా? లేక మూలాలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నారా? అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. ఒక్కటి రెండు చోట్ల తనిఖీలు నిర్వహించడం, కొన్ని వాహనాలను పట్టుకోవడంతో సమస్య పరిష్కారం కాదని స్థానికులు అంటున్నారు. ఇసుక తవ్వకాల నుంచి రవాణా వరకు, నిల్వ కేంద్రాల నుంచి కృత్రిమ ఇసుక తయారీ వరకు మొత్తం వ్యవస్థపై ఒకేసారి నిఘా




పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

**రాజకీయ ముసుగులో అసలు బాస్‌లు ఎవరు?**

ఇసుక తవ్వకం, రవాణా, నిల్వ, కృత్రిమ ఇసుక తయారీ వంటి కార్యకలాపాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్న ఆరోపణలు నిజమైతే.. వాటి వెనుక ఎవరు ఉన్నారన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. కేవలం వాహన డ్రైవర్లు, చిన్నస్థాయి కార్మికులపై కేసులు నమోదు చేసి వ్యవహారాన్ని ముగించకుండా.. ఈ వ్యాపారానికి పెట్టుబడులు పెడుతున్నది ఎవరు? నిర్వహిస్తున్నది ఎవరు? ఎవరికి సరఫరా చేస్తున్నారు? ప్రభుత్వ యంత్రాంగంలో ఎవరి సహకారం ఉంది? అనే కోణంలో విచారణ జరగాలని ప్రజలు కోరుతున్నారు.

**అనుమతులపై శ్వేతపత్రం ప్రకటించాలి**

నక్కవాగు, చుట్టుపక్కల వివిధ గ్రామాల పరిధిలో ఇసుక తవ్వకాలు, నిల్వలు, రవాణా, కృత్రిమ ఇసుక తయారీకి సంబంధించిన అనుమతుల వివరాలను అధికారులు బహిర్గతం చేయాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతులు ఉంటే వాటి పరిమితులు ఏమిటి? అనుమతించిన పరిమాణం ఎంత? వాస్తవంగా ఎంత తవ్వుతున్నారు? ప్రభుత్వానికి ఎంత రుసుము చెల్లిస్తున్నారు? వంటి వివరాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేస్తున్నారు.

**రాత్రి రవాణాపై ప్రత్యేక నిఘా అవసరం**

సంగారెడ్డి నుంచి కర్ణాటక వైపు రాత్రివేళల్లో ఇసుక లారీల రాకపోకలు జరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ప్రధాన రహదారులు, గ్రామీణ మార్గాలు, వాగుల పరిసర ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. రవాణా చేస్తున్న ప్రతి వాహనానికి సంబంధించిన పత్రాలు, లోడ్ పరిమాణం, గమ్యస్థానం, రుసుముల చెల్లింపులను అధికారులు తనిఖీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**ఇనుప పాదం మోపాల్సిందే!**

ఇసుక దందాపై అధికారులు ఇకనైనా కఠినంగా వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైంది. నక్కవాగును ఇసుక వాగుగా మార్చే పరిస్థితులకు అడ్డుకట్ట వేయడంతోపాటు.. సహజ వనరుల దోపిడీకి పాల్పడుతున్నారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలి. అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా, అనధికార నిల్వలు, నిబంధనలకు విరుద్ధమైన కృత్రిమ ఇసుక తయారీ ఉన్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

విజిలెన్స్, రెవెన్యూ, గనుల శాఖల ఉన్నతాధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి.. ఇసుక దందా వెనుక ఉన్న అసలు వ్యక్తులను గుర్తించి, ప్రభుత్వ ఆదాయానికి జరిగిన నష్టాన్ని లెక్కించి, ప్రకృతి సంపదను కాపాడేందుకు 'ఇనుప పాదం' మోపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అధికారుల తనిఖీలతో అసలు నిజాలు వెలుగులోకి వస్తాయా? నక్కవాగు నుంచి కర్ణాటక వరకు సాగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇసుక రవాణా వెనుక ఉన్నది ఎవరు? కృత్రిమ ఇసుక తయారీ కేంద్రాలకు అనుమతులు ఉన్నాయా? ప్రభుత్వానికి చేరాల్సిన ఆదాయం ఎంత? ఈ ప్రశ్నలకు అధికారుల సమగ్ర విచారణే సమాధానం చెప్పాల్సి ఉంది.

హైదరాబాద్
4
ప్రజా పక్షం.. ప్రజా గొంతు..
జయ జయహే సూర్యోదయం
https://suryodhayam.com/
https://epaper.suryodhayam.com/
MANA SHOW
శుక్రవారం
4 సెప్టెంబర్
2026

## 1000 రోజుల కాంగ్రెస్ పాలనకు ప్రజల హర్షం - ఘనంగా బైక్ ర్యాలీ





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3:(సూర్యోదయం ):**

కాంగ్రెస్ ప్రజా పాలనకు 1000 రోజులు పూర్తయిన సందర్భంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. 283వ డివిజన్ డి మార్ట్ నుంచి ప్రారంభమైన ఈ భారీ బైక్ ర్యాలీలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ –మల్కాజిగిరి వైస్ ప్రెసిడెంట్ బి. శివకుమార్, 283వ డివిజన్ ప్రెసిడెంట్ కనకరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జైరామ్, 281వ డివిజన్ అధ్యక్షుడు జలీల్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిమి రెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కార్యం ప్రకాష్, మైనారిటీ అధ్యక్షుడు అజర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మురళీ, భాస్కర్, వెంకటేష్, మహిళా అధ్యక్షురాలు మాధవి రాణి, చిన్నమ్మ, నీల గుప్త, లక్ష్మీ రెడ్డి, లక్ష్మీ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేశారు.

## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన..

## 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్

హైదరాబాద్/అమరావతి:తెలుగు రాష్ట్రాల్లో రాగల కొద్దిరోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈశాన్య మధ్యప్రదేశ్ పరిసరాల్లో కొనసాగుతున్న అల్పపీడనం, దానికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనంతో పాటు బంగాళాఖాతం వరకు విస్తరించిన రుతుపవన ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు.తెలంగాణలో ఎల్లో అలర్ట్తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముండటంతో 13 జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. రాజధాని హైదరాబాద్‌తో పాటు జగిత్యాల, కామారెడ్డి తదితర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడొచ్చని పేర్కొంది.ఏపీలో మూడు రోజుల పాటు వానలుఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సెప్టెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల ఉరుములు, బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు నమోదయ్యే సూచనలున్నాయని స్పష్టం చేసింది.అధికారుల హెచ్చరికలు × వర్షాల నేపథ్యంలో బంగాళాఖాతం అల్లకల్లోలంగా మారే ప్రమాదం ఉన్నందున సెప్టెంబర్ 3, 4 తేదీల్లో మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. × వర్షం కురిసే సమయంలో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్లు, విద్యుత్ స్తంభాలు, భారీ హోర్డింగ్‌ల కింద నిలబడవద్దని సూచించారు.

## ఇంకుడు గుంతలను పరిశీలించిన కేంద్ర బృందం.

**కమాన్ పూర్** .కమాన్‌పూర్ మండలం పేరపల్లి గ్రామంలో చేపడుతున్న ఇంకుడు గుంతల నిర్మాణాలను కేంద్ర బృందం ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాలు, నిర్వహణ తీరుపై బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ విధిగా ఇంకుడు గుంతలు నిర్మించుకొని భూగర్భ జలాల పెంపునకు సహకరించాలని అధికారులు కోరారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారుల సందడి

**- శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించిన నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ విద్యార్థులు**

**- ఉట్టి కార్యక్రమం, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో పండుగ వాతావరణం**















**సూర్యాపేట సెప్టెంబర్ 3: (సూర్యోదయం ):**

సూర్యాపేట ప్లే క్లౌడ్ ప్రీ స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉట్టి కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. విద్యార్థులు ఎంతో ఆనందోత్సాహాలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల కేరింతలు, సందడి పాఠశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంగా మార్చాయి. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విద్యాభారతి మాట్లాడుతూ శ్రీకృష్ణుని జీవితం, బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ధర్మాన్ని కాపాడటం, కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించడం, ప్రేమ, ఐక్యత, సత్యం వంటి విలువలను విద్యార్థులు తమ జీవితాల్లో అలవర్చుకోవాలని సూచించారు.భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయడంలో ఇటువంటి వేడుకలు ఎంతో ముఖ్యమైనవని ఆయన తెలిపారు. విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ఐక్యతా భావాన్ని పెంపొందించేలా పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం పేర్కొంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడంతో నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.

